Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేల్చుదాం..




epaper.telanganaveena.com 01 శనివారం, మార్చి 2025 సంపుటి :2 సంచిక: 157 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-



## దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం

### దేశరక్షణలో హైదరాబాద్ కీలకం

### గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళ్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వారిలో దేశభక్తితో,

మిగతా 2 లో

# దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ



### ● పనిచేసిన వారికి పదవులు ఇస్తాం ● పనిచచేయని వారి పదవులు ఊడబెరుకుతాం ● రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి రక్ష ● కష్టపడ్డవారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుంది ● పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. రాహుల్ గాంధీని ప్రదాని చేయడమే లక్ష్యంగా అంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. పని చేసిన వారి జాబితాను కొత్త ఇంఛార్జ్ సిద్ధం చేస్తారు.. కొందరికి పదవులు రాలేదు..

మిగతా 2 లో

## విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం

### రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఏరంగం సంతోషంగా లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదం పొందుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. హెలికాప్టర్ యాత్రలు చేస్తూ.. చేపకూర విందులతో ఎంజాయ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ మంత్రులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

## యూటీఎస్ ద్వారా టికెట్ తీసుకుంటే 3శాతం క్యాష్‌బ్యాక్

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

రైల్వే ప్రయాణికులకు అన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టం (యూ టీఎస్) యాప్ ద్వారా టికెట్లు తీసుకుంటే 3 శాతం క్యాష్ బ్యాక్ వంటి సేవలు కల్పించింది దక్షిణ మధ్య రైల్వే. వినియోగదారుడికి అనుకూలమైన డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఊరెళ్లేందుకు రైల్వే స్టేషన్‌కు రావడం బుకింగ్ కౌంటర్ వద్ద రద్దీ ఉండడం చూసిన కొందరు ఏటీవీఎం (ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మిషన్)లను ఆశ్రయిస్తున్నారు.

## భాజాపా పాలనలో అణచివేత విధానాలు

### పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**



సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భాజపా పాలన లో దేశంలో అన్ని విధాలుగా అణ చివేత కొనసాగుతోందని ఆరో పించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని వివరించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం కూడా

మిగతా 2 లో

## దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్

### మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్

### దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం

### ఫిక్కీ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడ

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తాం. ప్రత్యేక బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా దళిత పారిశ్రామిక వేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటామని శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ,




మిగతా 2 లో

## కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే

### విభేదాలు అన్నవి ఉత్తిమాటలేనన్న మీనాక్షి

### లేక్‌వ్యూలో మీనాక్షిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు.. మా పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువగా



ఉందని కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలంగాణలో పనిచేసే అవకాశం వచ్చింది.. పీసీసీ చీఫ్, సీఎం, ఇతర నేతలు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానన్నారు. పార్టీ పటిష్టతకు,

మిగతా 2 లో



## 6న తెలంగాణ కేబినేట్ భేటీ

### పలు కీలక అంశాలపై చర్చ

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే

మిగతా 2 లో

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## ఎంతకాలమిా అప్పుల బాగోతం !

కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ఆయా రాష్ట్రల ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. ప్రతిదానికి కేంద్రం సాయాం చేయాలని దేబురిస్తున్నాయి. అదేపనిగా అప్పులు చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నాయి. సంక్షేమ పథకాల పేరుతో అప్పులు చేసి వడ్డీలు కడుతున్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రల్లో గత కెసిఆర్, జగన్ ఏలుబడిలో చేసిన లక్షల కోట్లు అభివృద్ధి పేరుతో దుబారా చేశారు. ఇప్పుడు వాటికి వడ్డీలకే వేలకోట్లు చెల్లించాల్సి వస్తోంది. ఇదంతా దుబారా కాక మరోటి కాదు. పథకాలపై సమీక్షించ కుండా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు పోటీపడి ఉచిత పథకాలు అమలు చేస్తున్నాయి. పెన్షన్లు కూడా భారంగా మారాయి. కిలో రూపాయి బియ్యం పథకం కూడా భారంగా మారింది. వీటిపై సమీక్షించి, ధరలు పెంచాలన్న ఆలోచన చేయడం లేదు. ఇవన్నీ సమీక్షిస్తూ నెలకు కనీసం ఐదారువేల కోట్ల రూపాయలు మిగులుతాయి. తెలంగాణనే తీసుకుంటే వేల కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తోందని సిఎం రేవంత్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు చూస్తే గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు ఎంతగా పెరిగాయో గమనించవచ్చు. అలాగే జగన్ చేసిన అప్పులకు కూటమి ప్రభుత్వం కూడా కోలుకోలేకుండా పోయింది. అప్పులు చెల్లించేం దుకు మరిన్ని అప్పులు చేసే బదులు ఖర్చులు తగ్గించుకోవచ్చు. దుబారాను అరికట్ట వచ్చు. కానీ ప్రభుత్వాలు అలా చేయడం లేదు. ప్రభుత్వ నిర్వహణ అంటే కేవలం అప్పులు చేసి, ప్రజలకు నగదు బదిలీ చేయడం అని జగన్ నిరూపించారు. రాష్ట్రాలన్నీ ఇలా దివాళా దిశగా ఉన్నాయి. ఎక్కడా అభివృద్ధి కన్నా ఓట్లు రాబట్టే పథకాలే సాగుతున్నాయి. ఇందుకు ఏ రాష్ట్రం కూడా మినహాయింపు కాదు. అభివృద్ధి పక్కకు పోయింది. తెలంగాణలో కాళేశ్వరంపై తప్పులు ఒప్పుకోకుండా బిఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. ఏ పథకం తీసుకున్నా అవినీతి కనిపిస్తోంది. నోరుంది కదాని బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విపరీత వ్యాఖ్యలు,ఆరోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ప్రతిపనికీ కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించకపోవడం వల్ల ఇలా దివాళా తీయాల్సి వస్తోంది. అయితే మోడీని ప్రశ్నించే ముందు తమ రాష్ట్రాల్లో తాము ఎంత సచ్ఛీలంగా పాలన చేస్తున్నామో ఆయా రాష్ట్రల్లో అధికారంలో ఉన్న పార్టీలు గమనించాలి. ప్రజలు చేస్తున్నవిమర్శలకు సమాధానం చెప్పాలి. అలాగని కేంద్రం చేస్తున్న ఆర్థిక దుర్వినియోగాన్ని తప్పు పట్టకుండా ఉండలేం. కేంద్రం చేస్తున్న దుర్వినియోగాన్ని, దుర్మార్గాలను ఎండగట్టాల్సిందే. అవినీతి నేతలకు త్వరగా శిక్షలు పడాలి. అప్పుడే దేశంలో జవాబుదారీతనం వస్తుంది. ఎంతమంది అవినీతికి పాల్పడ్డారో వారందరినీ ఒకే గాటన కట్టివుంటే బాగుండేది. రాజకీయ అవినీతిని, కార్పోరేట్ మోసాలను అరికట్టే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ మోడీ మాత్రం విమర్శలను పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని పట్టించుకోవడం లేదు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ఎంతకాలం ఇలా ముందుకు వెళతారన్నది చూడాలి. సిబిఐ, ఐటి, ఇడి దాడులపై వస్తున్న ఆరోపణలను పట్టించుకోవడం లేదు. ఆయా రాష్ట్రల్లో చిచ్చు పెట్టి అధికారాన్ని చేజిక్కించు కుంటున్న తీరు కాంగ్రెస్ పాలనకన్నా దారుణంగా ఉంది. వ్యవస్థలను భ్రష్టు పట్టించిన ఘనత కాంగ్రెస్ దయితే..అంతకుమించిన దారుణాలను ఇప్పుడు మోడీ అనుసరిస్తున్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టే ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదు. ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరిస్తూనే...అవినీతి నేతలను బొక్కలో వేయాల్సిందే. రాజ్యాంగ సంస్థలు అందరి విషయంలో సమన్యాయంతో వ్యవహరించాల్సిన బాధ్యత వుంది. భారత ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే రాజ్యాంగ వ్యవస్థలు పటిష్టంగా పనిచేయాలి. నిష్పాక్షి కంగా నిర్ణయాలు తీసుకోవాలి. అధికారంలో ఉన్న సమయంలో అధికార

పార్టీకి కొమ్ముకాసే విధంగా ఉండరాదు. ఇది ఒక్క కేంద్రం విషయంలో మాత్రమే జరగడం లేదు. రాష్ట్రాల్లో నూ ఇలాగే వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. కేంద్రాన్ని విమర్శిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉంటే అవి రాజకీయ జోక్యంతో రాజ్యాంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుంటు న్నాయి. అందుకే రాజ్యాంగ సంస్కరణలు రావాలని మేధావులు కోరుకుంటున్నారు. ప్రధానంగా వివిధ దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం,ప్రణాళికా సంఘం అంటే నీతి ఆయోగ్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, కంప్ట్రోలర్ అండ్ ఆడిట్జనరల్ వంటి అనేక సంస్థలు జవాబు దారీగా ఉండేలా పటిష్ట రాజ్యాంగం అవసరం. దేశ సమాఖ్య విధానంలో సహకార స్ఫూర్తిని పెంపొందించాల్సిన కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. భారత రాజ్యాంగ సంస్థల పట్ల విశ్వసనీయత పెరగాలి. అవి తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా ఉండకుండా చూసుకోవాలి. అందుకు దేశవ్యాప్తంగా చర్చచేయాలి. రాజ్యాంగాన్ని అడ్డం పెట్టుకుని స్వారీ చేసే పాలకుల తీరు మారాలి. ఇలాంటి పాలకులు వస్తారని బహుశా రాజ్యాంగ రచన చేసిన వారు ఊహించ ఉండరు. అందువల్ల వ్యవస్థలను బలోపేతం చేస్తూ..రాజకీయజోక్యం లేని పాలనా సంస్థలను రూపొందించుకోవాలి. కేంద్రంలో లేదా రాష్ట్రంలో అధికరాంలో ఉన్న పార్టీలు తమ అవసరాలకు వాటిని దుర్వినియోగం చేసే విధానాలకు చెక్ పెట్టాల్సిన అసవరం ఏర్పడింది. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే పాలకులు స్వారీ చేస్తారని ప్రజలు గుర్తించాలి. ఇలా ప్రజలు నిద్రలో ఉన్నంత కాలం పాలకుల తమ విధానాలనే రుద్దుతారు. తాము చేసిందే కరెక్ట్ అని చెబుతారు. దీనిని అడ్డుకోవడం అన్నది ప్రజలు తమ కర్తవ్యంగా గుర్తించాలి.తాము అప్పగించిన అధికారం దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి. నిరంతరంగా ఇలాంటి అనర్థాలపై ప్రజలు చర్చించాలి. రాజ్యాంగ వ్యవస్థల పనితీరు, పాలకుల పనితీరు, అవినీతి పాలనలపై చర్చించాలి. ఎవరు అవినీతికి పాల్పడినా తోణ శిక్షలు పడేలా చేయాలి. రాజకీయ అవినీతకి లోక్‌పాల్ లాంటి సంస్థలు రావాలి. రాజ్యాంగ పరిరక్షణతో పాలకుల అవినీతి, అక్రమాలపై మేధావులు గొంతెత్తాలి. నిరంతరం ప్రజలను జాగరూకత పర్చాలి. రాష్ట్రలు ఆర్థిక జవాబుదారీతనంతోముందుకు సాగేలా చూడాలి. ఇష్టం వచ్చినట్లు అప్పులు చేసి, అభివృద్ధి కోసమే అంటే బోనెక్కించాల్సి రావాలి.

### దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం

# తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

మొదటి విడతలో కార్పొరేషన్ చైర్మన్లు రెండేళ్లు అవకాశం ఇచ్చాం.. పని తీరు సరిగ్గా లేని వారిని కొనసాగించామని పేర్కొన్నారు. ఇప్పుడు ఏం అనను.. రెన్యువల్ కోసం వస్తారు కదా అప్పుడు చెప్తానని తెలిపారు. పదవి వచ్చింది కదా అని కూర్చున్న వాళ్లకు కొనసాగింపు ఉండదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఇక, మార్చి 10వ తేదీ లోపు ఇంఛార్జ్ మంత్రులు జిల్లాకు వెళ్ళండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదాయ కమిటీలు, మార్కెట్ కమిటి డైరెక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి.. వాటికి సంబంధించిన జాబితా సిద్ధం చేయండి.. అందరికీ పదవులు ఇచ్చేద్దాం.. అలాగే, పదవులు వచ్చిన వాళ్ళు.. పదవి వచ్చింది నేను ఎందుకు పని చేయడం అనుకుంటున్నారు.. పదవి రాని వారు, పదవి రాలేదు కదా నేననేందుకు పని చేయడం అని అనుకుంటున్నారు.. మంచిని మైక్ లో చెప్పండి.. ఇక, పార్టీ నాయకులకు నా విజ్ఞప్తి.. ఏదైనా సమస్య అంటే చెవిలో చెప్పండి అన్నారు. గుజరాత్ మోడల్ సక్సెస్ మోడల్ కాదు.. ఆయన ప్రమోట్ చేసుకున్నారు.. టాక్స్ కలెక్షన్ లో తెలంగాణ నే టాప్.. ఆరో ప్లేస్ లో గుజరాత్ ఉంది.. విదేశీ పెట్టుబడులు తెచ్చింది తెలంగాణ.. వరి ధాన్యం పండించిన మొదటి రాష్ట్రం తెలంగాణ.. కాళేశ్వరం లేకుండానే కోటి 56 లక్షల టన్నులు పండించామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అలాగే, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు కసి తగ్గొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మేము కష్ట పడుతున్నాం.. మీరంతా కష్ట పడాలన్నారు. అనుకూల వాతావరణం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడండి అని చెప్పుకొచ్చారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అందరు అక్కడికి వెళ్లారు.. రెస్క్యూ ఆపరేషన్ ను మంత్రులు దగ్గరుండి మరి పరిశీలించారు అని చెప్పారు. ఇక, కాస్మటిక్ చార్జీలు కేసీఆర్ పెంచలేదు.. మనం పెంచాము అని రేవంత్ రెడ్డి తెలిపారు.

### 6న తెలంగాణ

# కేబినేట్ భేటీ

మొదటి పేజీ తరువాయి

చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది.

# భాజాపా పాలనలో అణచివేత విధానాలు

మొదటి పేజీ తరువాయి

సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని.. ప్రచారం చేయడంలో కొంత వెనుకబడిపోయామని తెలిపారు. దేశం మొత్తంలో తెలంగాణలోనే ఈ ఏడాది ఎక్కువ ధాన్యం పండించినట్లు పేర్కొన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ఇవన్నీ జనంలోకి తీసుకెళ్లి ప్రచారం చేసుకోవాలని వివరించారు. పీసీసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### హరీశ్‌రావుపై

# మరో కేసు నమోదు

హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై మరో కేసు నమోదు అయింది. బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్‌రావు, ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ -1 గా వంశీ కృష్ణ, ఏ -2 గా హరీష్‌రావు, ఏ-3 సంతోష్‌కుమార్, ఏ-4గా పరుశురాములు పేర్లు చేర్చారు. బీఎస్ఎన్ యాక్ట్‌ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

### పిటిషనర్ల వినతి స్వీకరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):



నగరంలోని కేబీఆర్ పార్కురహదారి విస్తరణకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రహదారి విస్తరణ వల్ల 306 ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్నామని రోడ్డు నెం 92లో ఉన్న కాలనీవాసుల పిటిషన్ వేశారు. 100 నుంచి 120 ఫీట్ల వరకు విస్తరణ చేపడుతున్నారనట్లు పిటిషనర్లు తెలిపారు. విరంచి ఆస్పత్రి చౌరస్తా నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు విస్తరణ చేయాలని నిర్ణయించారని, రహదారి విస్తరణపై సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని కాలనీవాసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు మార్కింగ్ వేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రహదారికి మరోవైపు ప్రభుత్వ భూమియే ఉందన్నారు. అటువైపే పూర్తిగా విస్తరణ చేపడితే నష్టం తగ్గుతుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు.. మరోసారి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వాలని పిటిషనర్లను ఆదేశించింది. పిటిషనర్ల వినతిపత్రాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు న్యాయస్థానం ఆదేశిస్తూ.. పిటిషన్లపై విచారణ ముగించింది.

### దేశ ప్రగతి, రక్షణకు

# నూతన ఆవిష్కరణలు అవసరం

మొదటి పేజీ తరువాయి

దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఏఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గతంలో మీతో చర్చించినట్లుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలని.. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని అన్నారు. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని.. అందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారం, మద్దతు అవసరమని తెలిపారు. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తాము ప్రయత్నిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో

# కృషి చేసే పార్టీ కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. పారిశ్రామికవేత్తలకు రాయితీగా అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైనే ఉన్నాయి. వీటిలో రూ.2,200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాల్సి ఉంది. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెలలో రూ.300 కోట్లు చెల్లిస్తాం. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీ తీసుకొచ్చాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. తమిళనాడు, కర్ణాటకలో పారిశ్రామిక విధానాలపై అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

### విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో

# రేవంత్ ప్రజా ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. “అన్నం వండలేదు గుడిలో తినండి” అని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుదిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి హాస్టల్ సిబ్బంది వంట చేయడం మానేశారని కేటీఆర్ తెలిపారు. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

### యూటీఎస్ ద్వారా టికెట్ తీసుకుంటే

# 3శాతం క్యాష్‌బ్యాక్

మొదటి పేజీ తరువాయి

దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు 2016లో హైదరాబాద్ జంట నగరాల్లో 26 సబర్బన్ స్టేషన్‌లలో జోన్ వారీగా యూటీఎస్ మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది. 2018 జూలైలో రైల్వేలోని అన్ని స్టేషన్లను యూటీఎస్ కవర్ చేస్తూ ప్లాట్ ఫాం ప్రయాణ టికెట్లు బుకింగ్ కోసం అన్ని నాన్-సబర్బన్ స్టేషన్లకు ఈ సౌకర్యం విస్తరించబడింది. ఆధునిక టికెట్ వ్యవస్థలో యూటీఎస్ యాప్ ప్రయాణికులకు సులువుగా మారింది. రైల్వేలో రిజర్వ్ చేయని టికెట్లపై ప్రయాణించే వారికి ఇదోక వరమని చెప్పవచ్చు. డిజిటల్ ఇండియా విధానానికి అనుగునంగా ఈ యాప్ నగదు రహిత లావాదేవీలను అనుమతిస్తుంది. అదే విధంగా ప్రయాణికులకు సులువుగా ఉండేందుకు ఆర్-వాలెట్, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే, లేదంటే ఇంటర్నెంట్ బ్యాకింగ్ వంటి డిజిటల్ మోడ్‌ల ద్వారా చెల్లించేందుకు వెసులుబాటు కల్పించారు. ప్రయాణికులకు ఇష్టం ఉంటే రూ. 20 వేల వరకు డిపాజిట్ చేసుకునే విధంగా సౌకర్యాల్ని కల్పించారు. ఆర్ వాలెట్ ద్వారా టికెట్లు కొనుగోలు చేసుకునే ప్రయాణికులకు రైల్వే యంత్రాంగం 3 శాతం క్యాష్ బ్యాక్ ఇస్తున్నారు. ఆన్‌లైన్ టికెట్ల కొనుగోలు విషయంలో రోజు రోజుకు విక్రయాలు క్రమంగా పెరుగుతున్నాయి. యూటీఎస్ యాప్ ద్వారా 2023-24లో ఏప్రిల్ నుంచి జనవరి వరకు ఒక రోజులో 83.510 మంది ప్రయాణికులు సేవలు వినియోగించుకున్నారు. 2024-25 ఏడాదిలో ప్రతి రోజుకు 93,487 ప్రయాణికులు ఆన్‌లైన్ సేవలు వినియోగించుకున్న క్రమంలో 12 శాతం పెరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న వారు దాదాపు రైలు ప్రయాణం కోసం ఇంటి నుంచే ఆన్‌లైన్ సేవలు వినియోగించుకుంటున్నారు. స్మార్ట్‌ఫోన్‌లో యూటీఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని టికెట్ కొనుకుని సులువుగా రైలు ప్రయాణం చేయవచ్చు. లేదంటే ప్రయాణికులు నేరుగా బుకింగ్ కౌంటర్ వద్దకు వచ్చి కౌంటర్ల వద్ద యూటీఎస్ క్యూ ఆర్ కోడ్‌ను వినియోగించుకోవచ్చు.

### కాంగ్రెస్‌లో అంతర్గత

# ప్రజాస్వామ్యం ఎక్కువే

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లధానికి కృషి చేస్తానన్నారు. శుక్రవారం లేక్‌వ్యూలో బసలచేసిన ఆమెను సిఎం రేవంత్, మంత్రి పొన్నంలు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవు..ప్రజాస్వామ్యం కాంగ్రెస్ లో ఎక్కువ..పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి.. అందరి అభిప్రాయాలకు సముచితస్థానం కల్పిస్తూ ముందుకెళ్తామన్నారు. తెలంగాణను సోనియా గాంధీ ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారో..ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇక కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చాలా సాదా సీదా వ్యక్తి. దిల్ కుష్ తో కార్యాలయ బయట కార్యకర్తలను కలిసి విష్ చేశారు. బొకేలు ఇస్తుంటే నిరాకరించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ బ్రహ్మచారిణి. చాలా సాదా సీదాగా ఉంటారు. అత్యవసర మీటింగులకు, రాహుల్ ఇతర రాష్ట్రాల్లో ఉన్నప్పుడు అత్యవసర పిలుపు వస్తే మినహా ఆమె విమాన ప్రయాణం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె ఇడ్లీయే ఆమె బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ అని తెలుస్తోంది. కేవలం రెండు జతల బట్టలే వాడుతారని అంటున్నారు. స్వాగతాలు, సన్మానాలు, బొకేలకు చాలా దూరంగా ఉంటారు. శనివారం మౌన వ్రతం పాటిస్తారు. గాంధేయ సిద్దాంతంలో భాగం. ఆ రోజు ఎవరితో మాట్లాడరని, కేవలం సంజ్ఞలతోనే నడిపిస్తారని అంటున్నారు. కాన్వాయ్ ప్రయాణానికి దూరం సాధారణంగా ఆమె ఆటోలో వెళ్లేందుకు ప్రయార్టీ ఇస్తారు. ఎక్కడైనా రాత్రి బస చేయాల్సి వస్తే సొంత ఖర్చులతో మాజీ ఎంపీ హోదాలో ప్రభుత్వ అతిథి గృహంలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఇవ్వాళ రాత్రి కూడా దిల్ కుశా గెస్ట్ హౌస్ లో ఆమె బస చేయనున్నారు. ఇందుకోసం ఆమె నేరుగా ఆన్ లైన్ లోనే రూ. 50 చెల్లించి ఓ గదిని బుక్ చేసుకున్నారు. గ్రూప్ మీటింగులు తప్ప పర్సనల్ మీటింగ్స్ కు దూరం. సమయ పాలన కచ్చితంగా పాటిస్తారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# ఘనంగా మెజిషియన్స్ డే వేడుకలు....

## మెజీషియన్ అర్జున్ కు సన్మానం...

**తెలంగాణ వీణ, దుండిగల్**

ప్రపంచ ప్రాఖ్యత ఇంద్రజాలికులు పీసీ సర్కార్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెజీషిషన్ ఎం. అర్జున్ కు పీసీ సర్కార్ మెమోరియల్ అవార్డును అందజేశారు. తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ సహకారంతో ఆర్కే వండర్ వరల్డ్, తెలంగాణ మేజిక్ ఆకాడమీలు సంయుక్తంగా నిర్వహించిన వరల్డ్ మెజీషియన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో హై కోర్ట్ న్యాయమూర్తి సూరేపల్లి నంద , ప్రముఖ జాతీయ అంతర్జాతీయ ఇంద్రజాలకులు బీవీ పట్టాభిరం, మేజిక్ స్టోర్ బోస్, సివి రమణ, మర్రి రమేష్, స్టిక్ మనోహర్. నాగేశ్వరరావు, రఘుబాబు, డా. రమ్యశ్రీ చేతులు మీదుగా పిసి సర్కార్ మెమోరియల్ అవార్డును, ఎం.అర్జున్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ని గజమాలతో సన్మానించా




# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**తెలంగాణ వీణ:బాచుపల్లి**

నేడు తేది: 28.02.2025 న పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపేట్ యందు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం జరుపుకోవడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా సైన్స్ టీచర్స్ సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి విద్యార్థులచె సైన్స్ నమూనాలు, ప్రయోగాలు ప్రదర్శింప జేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సర్ సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి పెంచుకొని శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి. తద్వారా భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగి బావి భారత శాస్త్ర వేత్తలు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా సైన్స్ ప్రాముఖ్యత ను తెలియజేసేలా విద్యార్థులు చక్కటి పాటలు పాడారు, నృత్య ప్రదర్శనలు మరియు పాత్రాభినయాలు చేశారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు పోకల శేఖర్, రాచప్ప, ప్రభాకర్ రెడ్డి, ఆంధ్ర వాణి, మల్లికార్జున్ మరియు విజయ భాస్కర్ రెడ్డి మరియు సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఘట్కేసర్ లొ చికెన్ ఉచితం.... ఎగబడిన జనం..

**తెలంగాణ వీణ ఉప్పల్ :**

బర్డ్ ఫ్లూ ఇఫ్ఫెక్ట్ తో కోళ్ల వ్యాపారం దివాళా తీసింది. వ్యాపారం లొ మళ్ళీ రానించాలంటే చికెన్ వ్యాపారులు అవగాహనా కల్పించడానికి శుక్రవారం రోజున సుమారుగా ముదువందల కిలోల చికెన్ ఫ్రయి ఉచతంగా రెండూవేయిల ఉడకపెట్టి న గుడ్లు పంపిణిచేశారు. బర్డ్ ఫ్లూ వ్యాధులు వస్తాయన్న పూకార్లు నమ్మవద్దని పిలుపు నిచ్చారు






# నిమ్మకు నీరెత్తిన విద్యా శాఖాధికారులు...


## రంగారెడ్డి జిల్లాలో విచ్చలవిడిగా కొత్త బ్రాంచ్ ప్రైవేటు పాఠశాలలకు అనుమతి...

## మండల విద్యాశాఖ అధికారి జిల్లా విద్యా శాఖాధికారులతో కుమ్మక్కై అనుమతులు...

## ఫైర్ సేఫ్టీ ట్రాఫిక్ పోలీసులు అనుమతి లేకుండా కొత్త బ్రాంచ్ విద్యాసంస్థలకు పర్మిషన్లు...

**తెలంగాణవీణ , హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. విద్యాశాఖ కు మంత్రి లేకపోవడంతో విద్యాశాఖ అధికారులు పలుకుబడి కలిగిన బడా నాయకులతో కుమ్మక్కై విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారు..ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, హైదర్గూడా లో అత్తాపూర్ ఓ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా అనుమతులు ఇవ్వడంతో...అదే పాఠశాల యాజమాన్యం కూత వేటు దూరం లో యదేచ్ఛగా ఉప్పరపల్లిలో మరో బ్రాంచ్ ప్రారంభించి, మరో అడుగు దూరంలో ఇదే పాఠశాల యాజమాన్యం శివరాం పల్లిలో నాలుగు అంతస్తుల బిల్డింగ్ కింద సెల్లార్ ఉన్నా ,ట్రాఫిక్ పోలీసుల నుంచి అనుమతి లేకుండా, ఫైర్ సేఫ్టీ ,బిల్డింగ్ కు సెట్ బ్యాక్ లేకుండా, ముఖ్యంగా పార్కింగ్ స్థలం లేని బిల్డింగును ప్రైవేటు పాఠశాలకు అనుమతి ఇవ్వడం శోచనీయం.. ఇదే పాఠశాల అత్తాపూర్ బ్రాంచ్ బిల్డింగ్ కింది భాగంలో మొత్తం బేకరీ ఉండడం గమనార్హం. ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే విద్యార్థుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు అని తల్లితండ్రులు , స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా శివరాంపల్లిలో కొత్తగా ప్రారంభం కానున్న ఓ బడా కార్పొరేట్ బ్రాంచ్ పాఠశాలకు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి మరియు రంగారెడ్డి జిల్లా విద్యాధికారి తో కుమ్మక్కై పర్మిషన్లు ఇవ్వటకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం... రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాలలకు పూర్తి నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలని ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఈ విద్యా శాఖకు మంత్రి లేకపోవడంతో మండల స్థాయి విద్యాధికారులు, జిల్లా స్థాయి విద్యా




అధికారులు ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడంతో విద్యాశాఖ అస్తవ్యస్తంగా తయారయింది. రాష్ట్రంలో అత్యధిక ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు రంగారెడ్డి జిల్లాలో ఉండటంతో విద్యా వ్యాపారం ఏ




స్థాయిలో జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. ఇకనైనా విద్యా హక్కు చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలి..

# ఉన్నత సేవలకు కలకాలం గుర్తింపు

## ఎంఈఓ వసంత కుమారి పదవి విరమణ సభ - ఆకట్టుకున్న విద్యార్థుల ఆటపాట

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 28**

అంకితభావం తో పనిచేయాలని అప్పుడే ప్రజా గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి అన్నారు. తుంకుంట మునిసిపల్ పరిధిలోని మొగుళ్ళవెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో శామీర్‌పేట మండల విద్యాధికారి వసంత కుమారి ఉద్యోగ విరమణ సభ శామీర్‌పేటలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ విరమణ ప్రతి ఉద్యోగికి సర్వసాధారణమని, కానీ ఉన్నతంగా అందించిన సేవలు కలకాలం ప్రజల్లో హృదయాల్లో నిలిచిపోతాయన్నారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన ప్రయోజనాలు పూర్తిగా అందకున్నా ఉపాధ్యాయులు కష్టపడి పని చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా, ఎంఈవోగా వసంతకుమారి ఉన్నతంగా సేవ అందించి, ఇటు అధికారులు, అటు ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించేది ఉపాధ్యాయులే అన్నారు. తెలంగాణ సమాజాన్ని డ్రగ్స్ వెంటాడుతున్నాయని, యువత సన్మార్గంలో నడిపేందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు. చదువుతో పాటు నైతిక విలువలను కూడా నేర్పించాలని సూచించారు. పేదరికం చదువుకు అడ్డు కాదని, కష్టపడి చదివితే పేదరికాన్ని దూరం చేసుకొని, సమాజంలో ఉన్నతంగా నిలదొక్కుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయకుమారి, వివిధ మండలాల ఎంఈవోలు రంగాచారి, భాగ్యామణి, శశిధర్, బాపురెడ్డి, సురేష్ , కౌన్సిలర్



రాజకుమార్ యాదవ్, ఆర్టీఏ సభ్యుడు సభ్యుడు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎంపిక కసరత్తు

## రేసులో ముందున్న శివరాజ్ సింగ్ చౌహాన్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**



భారతీయ జనతా పార్టీకి త్వరలో కొత్త అధ్యక్షుడు రాబోతున్నాడన్న వార్తల నేపథ్యంలో..తదుపరి అధ్యక్షపీఠం ఎవరిని వరిస్తుందో అన్న చర్చ సాగుతోంది. పార్టీకి విధేయకంగా ఉండడంతో పాటు సంఘ్, పరిషత్ అనుభవం ఉంటే అదనపు ఆకర్శణ కాగలదు. మరోవైపు పార్టీని నడిపించే సత్తా కూడా ముఖ్యం. వివిధ రాష్ట్రాలతో పరిచయం, అందరినీ కలుపుకుపోవడం వంటివికూడా మరీ ముఖ్యం. దీనికితోడు ఛరిష్మా కూడా అసవరం ఉంటుంది. ప్రస్తుతం పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతుండగా త్వరలోనే జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే పక్రియ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. మార్చి 15లోగా దీనిపై పార్టీ నూతన అధినేత పేరును ప్రకటించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో నడ్డా వారసుడెవరు అనేది ఆసక్తికరంగా మారింది. భాజపా రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే పక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలి. ఇప్పటివరకు 12 రాష్ట్రాల్లో ఆ పక్రియ పూర్తయ్యింది. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం కనీసం మరో ఆరు రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంటుంది. దీంతో భాజపా తమ కార్యాచరణను ముమ్మరం చేసింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాం, గుజరాత్ రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రణాళికలు చేపట్టింది. మరోవైపు.. జాతీయఅధ్యక్షుడి పదవికి ప్రతిపాదిత పేర్లను సూచించాలని రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లను అధిష్ఠానం కోరింది. 2019లో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత 2020లో జేపీ నడ్డా జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. నడ్డా నాయకత్వంలో వివిధ రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ భాజపా సత్తా చాటింది. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన కాషాయ పార్టీ.. నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొని ఆరోగ్యశాఖ బాధ్యతలు అప్పగించింది. ఈక్రమంలోనే పార్టీ అధ్యక్ష బాధ్యతలను మరో నాయకుడికి అప్పగించేందుకు సిద్ధమైంది. అయితే, ఈ పదవికి ఎవరిని తీసుకోనున్నారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. రేసులో పలువురి పేర్లు తెర పైకి వస్తున్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెక్రటరీ సునీల్ బన్సల్, మహారాష్ట్ర భాజపా అగ్రనేత వినోద్ తావడే పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే బిజెపిలో పేర్లు ప్రచారంలో ఉన్నా...అప్పటికప్పుడు మళ్లీ కొత్త పేర్లు వస్తుంటాయి. అయితే శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు ప్రముఖంగా వినపడుతోంది.



# పీవీ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 28 :**

మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. పాఠశాల యాజమాన్యం కమిషనర్ నాగిరెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకిస్తూ విద్యార్థులను వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ప్రశ్నలు అడగడం జరిగింది. అనంతరం కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత సమాజంలో ఆలోచన విధానాన్ని కలిగి ఉండాలని అన్నారు. మన చుట్టూ ఉన్న ప్రతి పరికరాన్ని ఎవరో ఒకరు కొన్ని సంవత్సరాలు కష్టపడి తయారుచేసినదేనని అన్నారు. మానవ జీవితం సైన్స్ తో ముడిపడి ఉందని, విద్యార్థులుగా మీరు కూడ భవిష్యత్తులో తక్కువ ఖర్చులో సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రాజెక్టులను తయారు చేయాలని తెలిపారు. చదివేటప్పుడు అర్థం చేసుకుని చదవాలని అర్థం కాకపోతే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. అదేవిధంగా చదువు అనేది మార్కుల కోసం కాకుండా కొత్త కొత్త విషయాలను, నైపుణ్యాలను వెలికి తీసే విధంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, రాజేందర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ అనిత ప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# వాసవి వనిత క్వీన్స్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు...

**తెలంగాణవీణ , వరంగల్ :**

వరంగల్ పట్టణం మట్టవాడ లోని మెట్రో లేడీస్ టైలర్ షాప్ యజమాని విశ్వనాథ్ జగదీశ్వర్ కు వాసవి వనిత క్వీన్స్ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో లో టైలర్స్ డే పురస్కరించుకొని 50ఏళ్ల గా సీనియర్ టైలర్ గా వృత్తి చేసుకుంటూ ఉన్న జగదీశ్వర్ ను క్లబ్ తరుపునుండి ప్రెసిడెంట్ వందనపు బిందు బహుమతి అందచేసి శాలువా తో సన్మానిచ్చారు. క్లబ్ ప్రెసిడెంట్ బిందు మాట్లాడుతూ వరంగల్ పట్టణం లో గత 50ఏళ్ళు గా టైలర్ వృత్తి లో కొనసాగిస్తూ అనేక కష్టాలు వచ్చిన ఎదురుకుంటూ తన వృత్తిని అప్పటి యూనియన్ కు వైస్ ప్రెసిడెంట్ గా పనిచేసి యూనియన్ సభ్యులు లకు సేవలు అందించారు.73వయసు లోనూ అప్పటి తరం నుండి ఇప్పటి తరం వరకు ఎన్ను మోడల్స్ డిజైన్స్ ను మహిళలకు అందిస్తూ. ఇప్పటి ఆన్లైన్ ద్వారా ప్రముఖ కంపెనీలు అందిస్తున్న డిజైన్లకు డీటుగా కొత్త తరం వారిని కూడా ఆకర్షించే విధంగా అందిస్తున్నందుకు మహిళలందరి తరుపున నుండి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో క్లబ్ ట్రెజరర్ పబ్బ శ్వేతా మరియు సభ్యులు పాల్గొన్నారు.



# బేడబుడగ సంఘాలకు ఎస్సీవర్గీకరణలో 3 శాతం పెంచాలని జస్టిస్‌షమీమ్ అక్తర్‌కు వినతి






**తెలంగాణ వీణ, హైదరాబాద్ :**

బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో బేడబుడగ సంఘాలకు ఎస్సీ వర్గీకరణలో

మూడు శాతం పెంచాలని కోరుతూ ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బేడబుడగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సరిపాటి వేణు మాట్లాడుతూ గతంలో ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో సుప్రీంకోర్టుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. గత 4వ తేది రోజున వర్గీకరణ విషయంలో మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి మూడు విభాగాలుగా మార్చి ఎస్సీ వర్గీకరణ చేర్చారని గుర్తు చేశారు. ఈ గ్రూపులో 15 కులాలను చేరుస్తూ 2011 జనాభా లెక్కల ప్రకారం వన్ పర్సెంట్ రిజర్వేషన్ కేటాయించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ విషయంలో సంచార కులాలుగా వెనుకబడ్డ వారికి ప్రాధాన్యత ఇస్తూ వర్గీకరణ చేయాల్సిందిగా అదేవిధంగా రిజర్వేషన్ శాతం పెంచాల్సిందిగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ 15 కులాల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన రెండు కులాలను ఏ కేటగిరిలో చేర్చడం జరిగిందన్నారు. ఏ కేటగిరిలో అభివృద్ధి చెందిన పంబాల, మన్నె కులాలను తొలగించి సుప్రీంకోర్టు ఏ రకంగా అయితే తీర్పించిందో అన్ని రంగాలలో వెనుకబడిన వారిని చేర్చి మూడు శాతం రిజర్వేషన్ శాతం పెంచాలని ఎస్సీ ఏకసభ్య కమిషన్ షమీం అక్తర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పస్తం కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుశురాం, ప్రొఫెసర్ శివశంకర్, నల్గొండ జిల్లాకు సంబంధించిన పర్వతం ఆంజనేయులు, శిరీషాల స్వామి, కొండపల్లి యాదగిరి, రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్, ఉద్యోగ సంఘ నాయకులు కత్తి జనార్దన్, గగనం శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకమైన సైన్స్ ఈవెంట్‌లలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రభంజనం..

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

అత్తాపూర్‌లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు శుక్రవారం తమ అకాడమిక్ ఎక్సలెన్స్, సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శించే రెండు ప్రముఖ సైన్స్ ఈవెంట్‌లలో తమ వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. 'రోబోటిక్ ఆర్మ్' అనే ప్రాజెక్టును డీఆర్డీఓ, ఏఈఎస్ఐ, కేఐవైఈ నిర్వహించిన కార్యక్రమంలో ప్రదర్శించారు. అక్కడ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఈ వేడుకలో 36,000 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు.స్కూల్ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ కోడూరు, ఉపాధ్యాయులు అర్చన, సక్లైన్, విద్యార్థులు మణిసుదీప్, సాయి ప్రన్షు, కెఎల్ఎస్ సహస్ర, సర్వేష్ కృష్ణ, అక్షిత్‌లు తమ అత్యుత్తమ ప్రాజెక్ట్‌కి గుర్తింపు పొందారు.మరోవైపు రాజేంద్ర నగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) నిర్వహించిన పోస్టర్ మేకింగ్, క్విజ్ పోటీల్లో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని తృతీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులు వారి విజ్ఞానం, నైపుణ్యాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి షాలీ ఉమ్మన్ వారితో పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ విజయాలు అత్తాపూర్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ను ఇన్నోవేషన్, అకాడమిక్ ఎక్సలెన్స్ కేంద్రంగా మార్చాయని యాజమాన్యం తెలిపింది.






# నాచారం లయన్స్ క్లబ్ మెగా హెల్త్ క్యాంపుకు మంచి స్పందన
## 500 మందికి సేవందించిన వైద్య బృందం

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

హైదరాబాద్ నాచారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాచారంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. సుమారు ఐదు వందల మంది వివిధ రకాల సేవలను అందుకున్నారు. కంటి పరీక్షలు, డయాబెటిక్ సేవలు, క్యాన్సర్ చికిత్స, దంత సంభంద వైద్యం, సాధారణ సేవలను రోగులకు వైద్యులు అందజేశారు. మోగా హెల్త్ క్యాంప్లో నాచారం చంద మామ మల్టిస్పెషాలిటి హాస్పిటల్ తో పాటు నగరంలోని త్రినేత్ర డెంటల్ హాస్పిటల్, ఎంఎస్ రెడ్డి ఐ..హాస్పిటల్, ఐకాన్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు తమ సేవలను అందించారు. ఈ శిభిరానికి లయన్స్ గవర్నర్ కృష్ణ ప్రసాద్, విడిఐ1, ఇన్నారెడ్డి, విడీఐ 2 కృష్ణారెడ్డి, జోనల్ చైర్పర్సన్ ఏటూ... జెడ్ నంది కొండ శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు బొదాని సదానంద్, కార్యదర్శి వెంకట రమణారెడ్డి, జోషాదికారి హేమెందర్, సభ్యులు, చందమామ హాస్పిటల్ ఎండి. వంశికృష్ణ మామిడాల, జిల్లా నాయకులు మామిడాల శేఖర్ రెడ్డితో పాటు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజ సేవలో భాగంగా తమ లయన్స్ క్లబ్ ఎన్నో రకాల సేవలను అందిస్తోందని క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు.





# తార్నాక డివిజన్ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సమావేశం..

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక డివిజన్ నెలకొన్న సమస్యలపై లాలాపేట్ లో సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ హాజరైయ్యారు. ఈ సమావేశానికి తార్నాక డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని తార్నాక లాలాపేట్ మానికేశ్వరి నగర్ పరిధిలో ప్రజలు సమస్య లతో పడుతున్న తీవ్రమైన భాదలను ఆదం సంతోష్ కుమార్ తెలియపరిచారు ఈ సమస్య లను అధి,ష్టానం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్, ఏ లింగయ్య, జి వెంకటేష్, అశోక్, తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.





# విజయ డెయిరీ తార్నాక మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
## కాంట్రాక్టర్ల నిరంకుశ విధానాలతో ట్రాన్స్పోర్ట్ కార్మికుల వెతలు.

**తెలంగాణ వీణ/తార్నాక:**

విజయ డెయిరీ ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనీ తార్నాక మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం అసోసియేషన్ నాయకులు టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్రెడ్డితో కలిసి ట్రాన్స్పోర్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రధానంగా విజయ డెయిరీ కాంట్రాక్టర్లు కొత్త రేటు ప్రకారం చెల్లించాలనీ కోరుతున్నారు. కానీ టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పాత రేటునే చెల్లిస్తున్నారని తెలియజేశారు. దీంతో తమకు ఆర్థికంగా నష్టపోతున్నామని, వాహనాల నిర్వాహణ, డ్రైవర్, క్లీనర్లకు జీతాలు చెల్లించలేకపోతున్నామని అన్నారు. ఈ విషయమై విజయ డెయిరీ అధికారులను సంప్రదిస్తే విజయ డెయిరీకి ఏలాంటి సంబంధం లేదని కాంట్రాక్టర్లతోనే మాట్లాడుకోవాలనీ అంటున్నారు. దీంతో అధికారుల తీరుపై వారు విజయ భవన్ ఎదుట నిరసన తెలిపారు. దాదాపు 30 సంవత్సరాలకు పైగా విజయ డెయిరీ పాల సరఫరా విభాగంలో సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలనీ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అసోసాయేషన్ అధ్యక్షులు బాల్రాజు, కొరపాక అంజన్న, అమిత్ ఖాన్,శంకర్, రోడ శ్రీనివాస్,జి నరహరి,హుసేన్,హయూబ్ మహ్మద్,శ్రీనివాస్,రాయ్ తదితరులున్నారు.





# మామునూరు ఎయిర్‌పోర్టుకు రెక్కలు

## విమానాశ్రయ విస్తరణకు కేంద్రం ఆమోదం

## ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



వరంగల్ నగర ప్రజలకు కేంద్రం శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎయిర్‌పోర్ట్ కలనెరవేర్చింది. వరంగల్ జిల్లాలోని మామూనూర్‌లో విమానాశ్రయ అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి ఇవ్వడంపై సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శంషాబాద్ నుంచి 150 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్‌పోర్టు ఉండరాదని జిఎంఆర్ సంస్థ గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం, రామ్మోహన నాయుడు జరిగిన చర్చల తర్వాత జిఎంఆర్ సంస్థ కూడా ఎలాంటి అభ్యంతరం లేదని తెలపింది. దీంతో విమానాశ్రయ పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ పరిధిలో 696 ఎకరాల స్థలం ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమి కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ మేరకు భూసేకర జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అవుతాయన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే

## విభేదాలు అన్నవి ఉత్తిమాటలేనన్న మీనాక్షి

## లేక్‌వ్యూలో మీనాక్షిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం



**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు.. మా పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉందని కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలంగాణలో పనిచేసే అవకాశం వచ్చింది.. పీసీసీ చీఫ్, సీఎం, ఇతర నేతలు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానన్నారు. పార్టీ పటిష్టతకు, రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానన్నారు. శుక్రవారం లేక్‌వ్యూలో బసచేసిన ఆమెను సిఎం రేవంత్, మంత్రి పొన్నంలు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవు..ప్రజాస్వామ్యం కాంగ్రెస్ లో ఎక్కువ..పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి.. అందరి అభిప్రాయాలకు సముచితస్థానం కల్పిస్తూ ముందుకెళ్తామన్నారు. తెలంగాణను సోనియా గాంధీ ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారో..ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇక కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చాలా సాదా సీదా వ్యక్తి. దిల్ కుష్ తో కార్యాలయ బయట కార్యకర్తలను కలిసి విష్ చేశారు. బొకేలు ఇస్తుంటే నిరాకరించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ బ్రహ్మచారిణి. చాలా సాదా సీదాగా ఉంటారు. అత్యవసర మీటింగులకు, రాహుల్ ఇతర రాష్టాల్లో ఉన్నప్పుడు అత్యవసర పిలుపు వస్తే మినహా ఆమె విమాన ప్రయాణం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె ఇడ్లీయే ఆమె బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ అని తెలుస్తోంది. కేవలం రెండు జతల బట్టలే వాడుతారని అంటున్నారు. స్వాగతాలు, సన్మానాలు, బొకేలకు చాలా దూరంగా ఉంటారు. శనివారం మౌన వ్రతం పాటిస్తారు. గాంధేయ సిద్ధాంతంలో భాగం. ఆ రోజు ఎవరితో మాట్లాడరని, కేవలం సంజ్ఞలతోనే నడిపిస్తారని అంటున్నారు. కాన్వాయ్ ప్రయాణానికి దూరం సాధారణంగా ఆమె ఆటోలో వెళ్లేందుకు ప్రయార్టీ ఇస్తారు. ఎక్కడైనా రాత్రి బస చేయాల్సి వస్తే సొంత ఖర్చులతో మాజీ ఎంపీ హోదాలో ప్రభుత్వ అతిథి గృహంలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఇవ్వాళ రాత్రి కూడా దిల్ కుశా గెస్ట్ హౌస్ లో ఆమె బస చేయనున్నారు. ఇందుకోసం ఆమె నేరుగా ఆన్ లైన్ లోనే రూ. 50 చెల్లించి ఓ గదిని బుక్ చేసుకున్నారు. గ్రూప్ మీటింగులు తప్ప పర్సనల్ మీటింగ్స్ కు దూరం. సమయ పాలన కచ్చితంగా పాటిస్తారు.

# కిచెన్ వ్యర్థాలతో బయోగ్యాస్

## క్యాంపస్‌లోని హాస్టళ్ల నుంచి వ్యర్థాలతో ఉత్పత్తిని చేసేందుకు అధికారుల ప్రణాళికలు



**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంపై జేఎన్‌టీయూ మరింత దృష్టి సారించింది. ఇప్పటికే సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కాలేజీలో సోలార్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటుతో విద్యుత్ చార్జీలు గణనీయంగా ఆదా అవుతుండగా, త్వరలో హైదరాబాద్ క్యాంపస్‌లోని హాస్టళ్ల నుంచి వచ్చే కిచెన్ వ్యర్థాలతో బయోగ్యాస్‌ని ఉత్పత్తి చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం వర్సిటీ ప్రాంగణంలో గౌతమి, కిన్నెర, మంజీరా, కమలానెహ్రూ వసతి గృహాలు ఉండగా, ఆయా హాస్టళ్ల నుంచి రోజుకు కనిష్టంగా 750నుంచి గరిష్టంగా 900క్వింటాళ్ల కిచెన్ వ్యర్థాలను మున్సిపాలిటీ డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. అయితే, ఆ వ్యర్థాలతో బయోగ్యాస్ ఉత్పత్తి చేస్తే గ్యాస్ ఖర్చులు ఆదా అవడమే కాకుండా యూనివర్సిటీకి గ్రీన్ ఎనర్జీ క్రెడిట్స్ కూడా లభిస్తాయని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కాలేజీకి న్యాక్ అక్రిడిటేషన్, ఎన్‌బీఏ అక్రిడిటేషన్‌ల కోసం సమర్పించే దరఖాస్తులో గ్రీన్ ఎనర్జీ క్రెడిట్స్‌కు ప్రాధాన్యం ఉండడంతో ఆయా అక్రిడిటేషన్లు పొందేందుకు ఈ అంశం దోహదపడనుంది. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడంలో భాగంగా బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చులో 50శాతం సబ్సిడీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయి. అయితే, ప్రస్తుతం భారీ ప్లాంట్లకు మాత్రమే అందిస్తున్న ఈ సబ్సిడీని చిన్న, మధ్యతరహా ప్లాంట్లకు కూడా అందించాలనే ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. కిచెన్ వ్యర్థాలు, ఆహార వ్యర్థాలతో బయోగ్యాసను ఉత్పత్తి చేయడంతో పాటు, చివరగా వచ్చే వ్యర్థాలను కూడా కంపోస్టు ఎరువుగా మార్చితే మరింత ఆదాయం సమకూరుతుందని బయోగ్యాస్ ప్రొడక్షన్ అంశంపై పరిశోధన చేసిన జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థి శ్రీనివాస్ తెలిపారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వర్సిటీ ప్రాంగణంలో వెయ్యి కేజీల సామర్థ్యం కలిగిన ఎనరోబిక్ డైజేషన్ (బయోగ్యాస్ ప్లాంట్)ను ఏర్పాటు చేస్తే జేఎన్‌టీయూను జీరో వేస్టేజ్ క్యాంప్‌సగా మార్చవచ్చని పేర్కొన్నారు. యూనివర్సిటీ హాస్టళ్లలో కిచెన్ వ్యర్థాల నుంచి బయోగ్యాస్ ఉత్పత్తి చేస్తే ఏటా రూ.4.32లక్షలు ఆదా అవుతుందని ఉన్నతాధికారులు ఒక అంచనాకు వచ్చారు. వెయ్యి కేజీల వ్యర్థాల సామర్థ్యం కలిగిన ప్లాంట్ ద్వారా రోజుకు 52కేజీల గ్యాస్‌ను ఉత్పత్తి చేసేందుకు వీలవుతుంది. సగటున రోజుకు 3 ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల వాడకానికి అయ్యే ఖర్చును రూ.3 వేల దాకా (సిలెండర్‌కు రూ.1,000చొప్పున) తగ్గించవచ్చు. నెలకు రూ.36వేలు ఆదా అవుతుండగా, ఏడాదికి రూ.4.32లక్షలు, ఐదేళ్లకు సుమారుగా రూ.22లక్షలు వ్యయాన్ని తగ్గించవచ్చని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా వర్సిటీలో బయోగ్యాస్ ప్లాంట్(ఎనరోబిక్ డైజేషన్)ను ఏర్పాటు చేస్తే పరిశోధక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆచార్యులు భావిస్తున్నారు.

# మెదక్ జిల్లా, వడియారం గ్రామంలోని జాతీయ విజ్ఞాన దినోత్సవం

**తెలంగాణ వీణ, చేగుంట**

నేడు జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని, సైన్స్ ఫెయిర్ మరియు డ్రాయింగ్ పోటీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మార్గదర్శక పాఠశాలలు మరియు ప్రాజెక్ట్ గ్రామాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, గ్రామాభివృద్ధి కమిటీ పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు మరియు మండల, జిల్లా స్థాయి విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మెదక్ జిల్లా, వడియారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడింది. %ూవీ% సెహ్గల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 5 పాఠశాలల నుండి 80 మంది విద్యార్థులు పాల్గొని, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు సంబంధించి 45 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులు స్థిరత్వం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించేలా రూపొందించబడ్డాయి."గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ" అనే థీమ్ పై ప్రదర్శించిన ప్రాజెక్టులలో అధికార భవనాల్లో పైకప్పు వర్షపు నీటి సంకలన విధానం, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సాగు విధానాలు, ద్రవ వ్యర్థ నిర్వహణ వ్యవస్థలు, సామూహిక సోక్ పిట్స్, గృహ మరియు తాగునీటి కోసం వర్షపు నీటి సేకరణ విధానాలు వంటి అంశాలు ప్రదర్శించబడ్డాయి.పర్యావరణ కాలుష్యం మరియు దాని ప్రభావాలపై 30 మంది విద్యార్థులు డ్రాయింగ్ పోటీ లో పాల్గొన్నారు.ఈ సైన్స్ ఫెయిర్ లో చిన్న పిల్లల సృజనాత్మకత మరియు వారి శాస్త్రీయ ఆలోచనా విధానం ఆకట్టుకుంది. వారు శాస్త్రీయ సూత్రాలను ఉపయోగించి సమకాలీన సమస్యలకు పరిష్కారాలు కనుగొనడంలో చూపించిన ప్రతిభ ఉత్సాహపరచింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండ వడియారం ఎచ్ ఎమ్, మసాయిపేట్ మండల విద్యాధికారి శ్రీమతి లీలావతి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సెహగల్ ఫౌండేషన్ సిబ్బంది కరీంనగర్ ఉపాధ్యాయుడు పెంట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# మారుతి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పై చర్యలు తీసుకోవాలి


-కార్మికుల కు తీవ్ర గాయాలు ఐనా నిర్లక్ష్యమా.

-కలెక్టరేట్ ముట్టడి స్తాము.

తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు.నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్.

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పౌరసరఫరాల అధికారిణి సుగుణ బాయ్ కి యూనియన్ నాయకుల విన్నవించారు.గత సోమవారం రాత్రి పోతాయిపల్లి గ్రామంలో జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కోరుతూ శుక్రవారం నాడు మేడ్చల్ జిల్లా పౌరసరఫరాల అధికారిణి సుగుణ బాయి కి తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ సలహాదారులు చామకూర రాజు ,కెవి గౌడ్ యూనియన్ ఉపాధ్యక్షులు ఎండి యూనుస్, అశి కుమార్ ,వేణు, రమేష్ ,రాజు తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు . ఈ దుర్ఘటనలో కార్మికుల తీవ్ర గాయాల పాలైన మారుతి భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ యజమాని పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డిస్ట్రిబ్యూటరే స్వయంగా అక్రమ రి ఫీల్లింగులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా జిల్లా సివిల్ సప్లై అధికారులకి యూనియన్ నేతలు ఫిర్యాదు చేశారు.అనంతరం వీరు విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ డిస్ట్రిబ్యూటరే పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు,లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కు ఫిర్యాదు చేసామని చెప్పారు.గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పై చర్యలు తీసుకోని పక్షంలో వేలాది మంది కార్మికుల చే కలెక్టర్ కార్యాలయం ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.




# ఆర్యవాటిక స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక డివిజన్ లాలాపేట వినోభానగర్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆర్యవాటిక వార్షికోత్సవ వేడుకలు,5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల విద్యాధికారి మదన్మోహన్రెడ్డి ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అంటే చులకన భావం వీడాలన్నారు. నేటి ప్రభుత్వాలు అన్ని రకాలైన సదుపాయాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసు కోవాలనీ అన్నారు. ఆనాడు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎందరో దేశానికి గొప్ప గొప్ప నాయకులుగా ఎదిగారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలనీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు లలిత, మంజుల, అనురాధ, పద్మావతి తదితరులున్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



# భూకంపాల గుర్తింపుపై అధ్యయనం చేసినందుకు అనుమల్ల శ్రీధర్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేసిన ఉస్మానియా యూనివర్సిటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

భూకంపాలను ముందుగానే గుర్తించి, నియంత్రణా చర్యలకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసినందుకు జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన అనుమల్ల శ్రీధర్‌కు దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థ అయినా ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఓయూలో జియోఫిజిక్స్‌లో పీజీ పూర్తిచేసి, ప్రొ. రామరాజ్ మాథుర్ మార్గదర్శకత్వంలో రీసెర్చ్ స్కాలర్‌గా భూకంపాల గుర్తింపునకు అధునాతన పద్ధతులు, విపత్తు నిర్వహణ సంసిద్ధత వ్యూహాలను మరింత బలోపేతం చేయడంపై శ్రీధర్ అధ్యయనం చేశారు. దేశంలోని 'దక్షిణ అండమాన్‌లోని పోర్ట్ బ్లెయిర్‌లో షాలో యాక్టివ్ ఫాల్ట్ సిగ్నేచర్‌లను గుర్తించే రిమోట్ సెన్సింగ్ జియోఫిజికల్ టెక్నిక్స్' అనే అంశంపై లోతైన పరిశోధన చేశారు. భూకంపాలు రాక ముందే గుర్తించడమే ఈ అధ్యయనం లక్ష్యం కాగా, పోర్ట్ బ్లెయిర్ భూకంపం తర్వాత అధునాతన ఫాల్ట్ డిటెక్షన్ పద్ధతుల అవసరాన్ని తన పరిశోధన ద్వారా చాటి చెప్పారు. జియోలాజికల్ సర్వే కోసం అయస్కాంత, విద్యుదయస్కాంత పరికరాలను ఉపయోగించి సరికొత్త విధానానికి రూపకల్పన చేయగా, దీనిద్వారా భూకంప అంచనా, విపత్తుల నిర్వహణకు అవసరమైన సమాచారాన్ని సేకరించే వీలు కలిగింది. తన అధ్యయనం ద్వారా ప్రభుత్వ సంస్థలు విపత్తు నిర్వహణ బృందాలను ముందుగానే అప్రమత్తం చేసే అవకాశం ఉంటుందని, అదేవిధంగా ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను సంసిద్ధత వ్యూహాలను మెరుగుపరచడానికి కచ్చితమైన సమాచారంతో సన్నద్ధం చేయడానికి తోడ్పడతుందని శ్రీధర్ పేర్కొన్నారు.

# నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు వీరంగం సృష్టించారు. మండలంలోని సాతాపూర్‌లో ఫ్లెక్సీలు కడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికిపాల్పడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత శుక్రవారం కొల్లాపూర్‌లో పర్యటించనున్న ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి మండలంలోని సాతాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు అనుచరులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో బీఆర్ఎస్ నాయకుడు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుజ్జల పరమేశ్‌పై దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన అతడిని దవాఖానాకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం శుక్రవారం రాత్రి డిశ్చార్జ్ అయ్యారు. పరమేశ్‌ను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. దాడి సమయంలో పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ చోద్యం చూస్తూ ఉండిపోయారని ఆరోపించారు.

# కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

## పిటిషనర్ల వినతి స్వీకరించి

## తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

నగరంలోని కేబీఆర్ పార్కురహదారి విస్తరణకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రహదారి విస్తరణ వల్ల 306 ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్నామని రోడ్డు నెం 92లో ఉన్న కాలనీవాసుల పిటిషన్ వేశారు. 100 నుంచి 120 ఫీట్ల వరకు విస్తరణ చేపడుతున్నారనట్లు పిటిషనర్లు తెలిపారు. విరంచి ఆస్పత్రి చౌరస్తా నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు విస్తరణ చేయాలని నిర్ణయించారని, రహదారి విస్తరణపై సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని కాలనీవాసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు మార్కింగ్ వేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రహదారికి మరోవైపు ప్రభుత్వ భూమియే ఉందన్నారు. అటువైపే పూర్తిగా విస్తరణ చేపడితే నష్టం తగ్గుతుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు.. మరోసారి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వాలని పిటిషనర్లను ఆదేశించింది. పిటిషనర్ల వినతిపత్రాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు న్యాయస్థానం ఆదేశిస్తూ.. పిటిషన్లపై విచారణ ముగించింది.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండే విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు

**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

ఎమ్మెల్సీ కవిత నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటన సందర్భంగా సింగోటంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ సిబ్బంది శేషవస్త్రంతోపాటు తీర్థప్రసాదాలు అందజేశారు. కవితతోపాటు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి, అభిలాష్‌రావు లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్నారు.

# వృద్ధులను కూడా వదలని అత్యాచారనిందతుడు

## ట్యాక్సీలో తీసుకెళ్లి నగలు, నగదు లాక్కోవడం అలవాటు

**పుణె,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

ఒంటరి వృద్ధులను టార్‌ఎట్ చేసి వారివద్ద ఉన్న నగదు, నగలను బెదరించి లాక్కోవడంలోనూ అత్యారా నిందితుడు సిద్ధహస్తుడని తేలింది. నగలతో కనిపించిన పలువురు వృద్ధులను తన ట్యాక్సీలో ఎక్కించుకొని, నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి వారిని బెదిరించి.. దోపిడీలకు పాల్పడేవాడని పోలీసులు తెలిపారు.పుణెలోని స్వర్‌గేటు బస్టాండ్ వద్ద 26 ఏళ్ల యువతిపై బస్సులో అత్యాచారానికి పాల్పడిన ఘటనలో మహారాష్ట్ర పోలీసులు నిందితుడు రామ్‌దాస్‌ను పట్టుకున్నారు. ఈక్రమంలో నిందితుడి గురించి కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. నిందితుడు నేర స్వభావం కలవాడని.. పలు చోరీలకు పాల్పడ్డాడని పోలీసులు పేర్కొన్నారు. 2019లో ఓ ట్యాక్సీ కొనుగోలు చేసినప్పటినుంచి పుణె-అహల్యనగర్ మార్గంలో తిప్పుతున్నట్లు విచారణలో తేలిందని అన్నారు. అప్పటినుంచి అతడు నిందితుడిపై దొంగతనం, దోపిడీ, చైన్‌స్నాచింగ్ మొదలైన పలు కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. 2019లో ఓ నేరం కేసులో జైలు శిక్ష అనుభవించి.. ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా అతడు తరచూ స్వర్‌గేటు బస్టాండ్ వద్ద తిరుగుతూ.. అక్కడికి వచ్చిన ప్రయాణికులకు తనను తాను పోలీస్‌గా పరిచయం చేసుకునేవాడని అన్నారు. యువతిపై అత్యాచారానికి ముందు కూడా నిందితుడు ఇన్‌షర్ట్ వేసుకొని.. చాలా నీట్‌గా రెడీ అయ్యాడని, ఆమెకు కూడా తనను పోలీసుగా పరిచయం చేసుకొని, అక్క అని సంభోదిస్తూ నమ్మించాడని పేర్కొన్నారు. పుణెలోని స్వర్‌గేట్ ప్రాతంలోని బస్‌స్టాప్ వద్ద మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో స్వగ్రామానికి వెళ్లేందుకు బస్‌స్టేషన్‌కు చేరుకున్న యువతిని తన గ్రామానికి చెందిన బస్సు మరోచోట ఉందని నిందితుడు రామ్‌దాస్ నమ్మించాడు. అనంతరం కొద్ది దూరంలో ఉన్న బస్సులోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు చెలరేగాయి. పోలీసులు 75 గంటల పాటు శ్రమించి పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకొన్నారు.

# మూడు రాష్ట్రాల్లో హిమపాతం

## మంచుతో కప్పకుపోయిన రోడ్లు

## ఉత్తరాఖండ్‌లో మంచు

## చరియల కింద 57 మందికార్మికులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

దేశంలోని మూడు రాష్ట్రాల్లో భారీగా మంచు కురుస్తోంది. జమ్ముకశ్మీర్ , హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ లలో మంచు తీవ్రంగా ఉన్నది. ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. ఎక్కడ చూసినా మంచు దిబ్బలే దర్శనమిస్తున్నాయి. కనుచూపుమేర శ్వేత వర్ణం అలుముకుంది. అక్కడ రోడ్లన్నీ శ్వేతవర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోవడంతో అధికారులు పలు రహదారుల్ని మూసివేశారు. జమ్ముకశ్మీర్‌లో ఎడతెరిపిలేకుండా మంచు కురుస్తోంది. దీంతో చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. అప్రమత్తమైన అధికారులు జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. దీంతో ఉదంపూర్ వద్ద రహదారిపై భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధికారులు రోడ్డుపై పేరుకుపోయిన మంచును తొలగిస్తున్నారు.హిమాచల్ ప్రదేశ్‌లోనూ విపరీతంగా మంచు పడుతోంది. లెహ్, స్పితి సహా పలు ప్రాంతాల్లో నిరంతరంగా మంచు వర్షం కురుస్తోంది. దీంతో ఇళ్లు, వాహనాలు, రోడ్లు, చెట్లపై దట్టంగా మంచు పేరుకుపోయింది. ఇక ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో తాజాగా వర్షం కురిసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో పెనుప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడి బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కు చెందిన సుమారు 57 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఇండియా-చైనా సరిహద్దు ప్రాంతంలోని ఎత్తైన పర్వత ప్రాంతం వద్ద రోడ్డు నిర్మాణం పనిలో కార్మికులు ఉండగా హిమపాతం విరుచుకుపడింది. సమాచారం తెలియగానే పోలీసులు, బీఆర్‌ఓ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మనా గ్రామానికి సమీపంలో మంచు చరియలు విరిగిపడి కార్మికులు చిక్కుకున్నప్పుడు సమాచారం అందిందని, వెంటనే ఐడీబీపీ, బీఆర్‌ఓ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించినట్టు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులందరూ సురక్షితంగా బయపడాలని లార్డ్ బద్రి విశాల్‌ను ప్రార్థిస్తు÷-న్నట్టు చెప్పారు. బీఆర్‌ఓ వర్క్ సైట్‌ను హిమ చరియలు విరుచుకుపడటంతో ప్రమాదం జరిగినట్టు ఉత్తరాఖండ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ ప్రతినిధి, ఐజీ నీలేష్ ఆనంద్ భర్నే తెలిపారు. నాలుగు అంబులెన్స్‌లను ప్రమాదస్థలికి పంపామని, విపరీతమైన మంచుకారణంగా సహాయక చర్యలకు అంతరాయం కలుగుతున్నట్టు బీఆర్‌ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీఆర్ మీనా చెప్పారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను కూడా అధిగమించి బాధితులను రక్షించేందుకు ఆర్మీ, ఎస్‌డీఆర్‌ఎఫ్, స్థానిక అధికారులు ఆపరేషన్ సాగిస్తున్నట్టు తెలిపారు. మరోవైపు,మంచు చరియలు విరిగిపడుతుండటంతో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. మరిన్ని మంచు చరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# కృషి, పట్టుదల, శ్రమ ఉంటే ఏదైనా సాధించొచ్చు : బ్రహ్మానందం


**హనుమకొండ,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

కృషి, పట్టుదల, శ్రమ ఉంటే ఏదైనా సాధించొచ్చని సినీనటుడు డాక్టర్ కె.బ్రహ్మానందం అన్నారు. వరంగల్ నిట్లో స్ప్రింగ్ స్ప్రి 2025 ప్రారంభించి మాట్లాడారు. చాలా పేదరికం నుంచి ఎన్నో అడ్డంకులు, అవహేళనలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానన్నారు. లాల్ బహుదూర్ శాస్త్రి, డా. బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం ఎంతో కష్టపడి చదివారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. లెక్చరర్ గా చేసినప్పటికీ నాకంటూ గుర్తింపు తెచ్చుకోవాలని ఆలోచించగా సినిమాల్లో నటించే అవకాశం రాగా ఒక్కో అడుగు వేస్తూ ఒడిసి పట్టుకున్నానని తెలిపారు. నీ దగ్గర డబ్బు ఉంటేనే నీకు గౌరవం ఇస్తారు. కృషి, పట్టుదల సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని చెప్పారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లైఫ్ ఈజ్ ఏ గేమ్.. వి షుడ్ హావ్ టు ప్లే అంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. 40 ఏళ్ల సినీ పరిశ్రమలో 1200 పైగా చిత్రాల్లో నటించాను. ప్రపంచంలోనే అత్యధికంగా సినిమాలు తీసిన వ్యక్తి గా నిలిచిపోయానని పేర్కొన్నారు. పద్మశ్రీ అవార్డు, డాక్టరేట్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించుకున్నాను. అందరూ బ్రహ్మ 'ఆనందంగా'ఉండాలి, మంచి ఆరోగ్యంతో మంచి ఆలోచనలు వస్తాయని విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు.

# బాబూ రాజేంద్రప్రసాద్‌కు సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా జాతి ఆయనకు నివాళి అర్పించింది. రాజ్యాంగపరిషత్ ఛైర్మన్‌గా, స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతిగా ఆయన జాతికి సేవ చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆబూ సేవలను స్మరించుకున్నారు.



# యువత శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలి : రాజ్‌నాథ్‌సింగ్

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. గ్లోబల్ లీడర్ షిప్‌లో యువతదే కీలక పాత్ర అని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని విజ్ఞాన్ వైభవ్-2025ను సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. సైన్స్ అండ్ టెక్నాలజీలో వచ్చే మార్పుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. రక్షణ శాఖ చారిత్రాత్మక విజయాల్లో కేంద్రం విశేష పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అయితే గత కొద్ది సంవత్సరాలుగా ఈ శాఖకు తాను మంత్రిగా ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నాన్నారు. మానవుని మేధ సంపత్తు చాలా గొప్పదని చెప్పారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రక్షణ శాఖలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో దేశం కొత్త ఒరవడిని సృష్టిస్తోందని పేర్కొన్నారు. దేశంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతోందన్నారు. అన్ని రంగాల్లో భారత్ అగ్రగామిగా మారుతోందని చెప్పారు. రక్షణ శాఖ చారిత్రాత్మక విజయాల్లో కేంద్రం విశేష పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అయితే గత కొద్ది సంవత్సరాలుగా ఈ శాఖకు తాను మంత్రిగా ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నాన్నారు. మానవుని మేధ సంపత్తు చాలా గొప్పదని చెప్పారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రక్షణ శాఖలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో దేశం కొత్త ఒరవడిని సృష్టిస్తోందని పేర్కొన్నారు. దేశంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతోందన్నారు. అన్ని రంగాల్లో భారత్ అగ్రగామిగా మారుతోందని చెప్పారు.



# 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

## భద్రతా ఏర్పాట్లపై అధికారులతో

## సిఎస్ సమీక్ష

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలంగాణ వీణ):**

మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటిచనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు.ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.



## భారత క్రీడాకారిణికి వరకట్న వేధింపులు
### సవీటి బూరా భర్త, కుటుంబసభ్యులపై కేసు నమోదు



ప్రపంచ బాక్సింగ ఛాంపియన్, అర్జున పురస్కార గ్రహీత సవీటి బూరా తన భర్త కుటుంబసభ్యులపై కేసు నమోదు చేయించారు. అత్తింటివారు వరకట్నం తీసుకురావాలని వేధిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. భారత కబడ్డీ మాజీ ఆటగాడు, ఆసియా క్రీడల కాంస్య పతక విజేత, అర్జున అవార్డు గ్రహీత దీపక్ హుడా వేధించడం సంచలనం రేపుతోంది. భర్తతోపాటు అతడి కుటుంబం అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని సవిటీ బూరా హర్యానాలోని హిస్సార్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు దీపక్ హుడా కుటుంబంపై కేసు నమోదు చేశారు.డబ్బులతోపాటు దీపక్ ఒక ఫార్చునర్ కారు డిమాండ్ చేస్తున్నాడని భార్య సవిటీ బూరా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కొన్ని సార్లు తనపై దాడికి పాల్పడ్డారని సవిటీ వాపోయింది. సెక్షన్ 85 కింద దీపక్ హుడా, అతడి కుటుంబసభ్యులపై కేసు నమ్మో చేశారు. అయితే గతంలోనే సవిటీ పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణకు పిలిచారు. మూడు సార్లు నోటీసులు ఇచ్చినా దీపక్ నుంచి స్పందన లేదని పోలీసులు చెబుతున్నారు. క్రీడా రంగంలో రాణిస్తున్న వీరిద్దరూ 2022లో వివాహం చేసుకున్నారు. 2024లో జరిగిన హర్యానా ఎన్నికల్లో దీపక్ హుడా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశాడు. రోహతక్ జిల్లా మెహమ్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. ఆ సమయంలో దీపక్ వెన్నంటే సవిటీ ఉంది. రాజకీయాల్లోకి వచ్చాక దీపక్ ప్రవర్తనలో మార్పు వచ్చిందని.. సమాజంలో గౌరవంగా.. విలాసవంతంగా బతకాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## చాలా ఒత్తిడికి లోనై ఇండియాతో ఓడిపోయాం పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్

చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ ల మధ్య గత ఆదివారం ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా లీగ్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఆరు వికెట్లతో ఈజీగా భారత్ గెలుపొందింది. పాక్ అంటేనే విరుచుకుపడే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అజేయ సెంచరీతో సత్తా చాటడంతో ఈజీ విక్టరీని భారత్ సొంతం చేసుకుంది. అయితే ఈ మ్యాచ్ లో పాక్ ఓడటంపై ఆ జట్టు కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ వింతైన కారణం చెప్పుకొచ్చాడు. చాలా ఒత్తిడికి లోనై తాము ఈ మ్యాచ్ లో ఓడిపోయామని పేర్కొన్నాడు. సొంతగడ్డపై జరగుతున్న మెగాటోర్నీలో కనీసం ఒక్క మ్యాచ్ లో కూడా పాక్ గెలుపొందలేక పోయింది. టోర్నీ తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ చేతిలో 60 పరుగులతో, భారత్ చేతిలో ఆరు వికెట్లతో ఓడిపోయింది. ఆ తర్వాత బంగ్లాదేశ్ తో జరిగాల్సిన లీగ్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. రావల్పిండిలో జరగాల్సిన ఈ మ్యాచ్ ప్రతికూల వాతావరణంతో రద్దయ్యింది. ఈ వేదికపై మ్యాచ్ రద్దు కావడం ఇది రెండోసారి.. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్ల మధ్య మ్యాచ్ కూడా అంతకుముందు రద్దయ్యింది. మెగాటోర్నీలో తమ వైఫల్యం వెనకాల ఆ జట్టు కోచ్ అజహర్ మహ్మూద్ కారణాలు తెలిపాడు. ప్రధాన ఆటగాళ్ల వైఫల్యం, ఒత్తిడితోనే తాము విఫలమయ్యామని పేర్కొన్నాడు. ఓపెనర్లు సయ్యూమ్ అయూబ్, ఫఖార్ జమాన్ గాయాలతో దూరం కావడం తమ ప్రణాళికలను దెబ్బ తీసిందని పేర్కొన్నాడు. ఆసీస్, న్యూజిలాండ్, జింబాబ్వేలపై అయూబ్ జోరుగా ఆడాడని, అయితే గాయం కారణంగా తను దూరమవడం తమకు షాక్ లాంటిదని పేర్కొన్నాడు. ఇక సరైన వ్యూహాలు లేకుండా జట్టును ఎంపిక చేయడం, తుదిజట్టు బ్యాటింగ్ లైనప్ పై కూడా పాక్ జట్టుపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ ను ఓపెనర్ గా ఆడించడం కూడా విమర్శలపాలయ్యింది. భారీ ఖర్చుతో నిర్వహిస్తున్న మెగాటోర్నీలో పాక్ విఫలం కావడంపై ఆ దేశ అభిమానులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. 19న టోర్నీ ప్రారంభమైందని, 23న టోర్నీ ముగిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కివీస్ తో మ్యాచ్ తో టోర్నీని ఆరంభించిన పాక్.. భారత్ చేతిలో ఓటమితో ఇంటిముఖం పట్టిందని పేర్కొంటున్నారు. ఇక తాము చేసిన పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకుంటామని, మెగాటోర్నీ ముగిశాక, న్యూజిలాండ్ పర్యటనలో మెరుగైన ప్రదర్శిస్తామని రిజ్వాన్ పేర్కొన్నాడు. ఇక దాయాదుల మధ్య మళ్లీ పోరు జరగాలంటే ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఆగక తప్పదు. భారత్ లో జరిగే ఆసియాకప్ లో ఇరుదేశాలు పోటీపడతాయి. టీ20 ఫార్మాట్ లో జరిగే ఈ టోర్నీ హైబ్రీడ్ మోడల్లో జరుగుతుందని తెలుస్తోంది. అంటే ఈ టోర్నీలో పాక్ ఆడే మ్యాచ్ లు భారత్ లో కాకుండా తటస్థ వేదికపై అంటే శ్రీలంక, దుబాయ్ లో జరిగే అవకాశముంది.



## పాక్ తో ద్వైపాక్షిక సిరీస్ ల పునరుద్ధరణకు ప్రయత్నాలు
### సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొంటేనే సిరీస్!

భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ లకు ఎంత క్రేజే చెప్పాల్సిన అవసరం లేదు. గతవారం ఇరుజట్ల మధ్య దుబాయ్ లో జరిగిన పోరుకు స్టేడియం ఫుల్ కాగా, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది టీవీల్లో ఈ మ్యాచ్ లను తిలకించారు. అయితే అడపాదడపా జరుగుతున్న ఈ మ్యాచ్ లకు ఇంత క్రేజ్ ఉండగా, ఇరుజట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్ లు జరిగితే ఈ క్రేజ్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. నిజానికి ఒక టెస్టు మ్యాచ్ కు అత్యధిక మంది హాజరైన రికార్డ్ దాయాది దేశాల పేరిటే ఉంది .1999లో కోల్కతా ఈడెన్ గార్డెన్స్ లో జరిగన మ్యాచ్ కు లక్షలాది మంది హాజరయ్యారు. 26 ఏళ్లు గడిచిన ఆ రికార్డు ఇంకా చెదిరి పోలేదు. అయితే ద్వైపాక్షిక సిరీస్ ను పునరుద్ధరించడంపై మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ సూచన చేశాడు. ఆ విధంగా చేస్తే ఇరు దేశాల మధ్య తిరిగి బైలేటరల్ సిరీస్ లు జరుగుతాయని పేర్కొన్నాడు. 2012లో చివరిసారిగా దాయాదుల మధ్య ద్వైపాక్షిక సిరీస్ జరిగింది. ఆ తర్వాత గత 13 ఏళ్లుగా ఎలాంటి సిరీస్ జరగడం లేదు. ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తలతోనే సిరీస్ లు జరగడం లేదు. ముఖ్యంగా సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుండటంతోనే పాక్ తో ద్వైపాక్షిక సంబంధాలను తెంచుకున్నామని బీసీసీఐ తెలిపింది. ఉగ్రావాదానికి స్వస్తి పలికి, సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొంటేనే బైలేటేరల్ సిరీస్ కు అంకురార్పణ జరుగుతుందని పేర్కొంటున్నాడు. అయితే ఇప్పటికే ద్వైపాక్షిక సిరీస్ ల పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నా, పైన చెప్పింది జరగకుంటే ఫలితం ఉండబోదని పేర్కొన్నాడు. ఇక గత కొంతకాలంగా పాక్ ప్రమాణాలు నానాటికీ దిగాజరుతున్నాయి. పసికూనల చేతిలోనూ ఓడిపోతూ పరాభవం పాలవుతోంది. 2017 చాంపియన్స్ ట్రోఫీ నెగ్గాక, మరే ఐసీసీ టోర్నీని నెగ్గలేదు. 2022 టీ20 ప్రపంచ కప్ ఫైనలే అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. ఇక వన్డేల విషయానికి వస్తే మరీ తీసికట్టు ప్రదర్శన చేస్తోంది. 2017 తర్వాత ఆడిన ఆరు వన్డేల్లో ఐదింటిలో ఓడిపోగా, ఒక మ్యాచ్ రద్దయ్యింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతతో కేవలం ఐసీసీ, ఆసియాకప్ లాంటి మల్టీ నేషన్ టోర్నీలోనే ఇరుజట్లు ఆడుతున్నాయి. ఈ ఏడాది ఆసియాకప్ ను భారత్ నిర్వహించనుంది. ఇందులో భారత్, పాక్ జట్లు మరోసారి ఢీకొంటాయి. అయితే ఈ మ్యాచ్ ను తటస్థ వేదికపై నిర్వహించే అవకాశముంది. శ్రీలంక లేదా యూఏఈ ఆతిథ్యమిచ్చే చాన్స్ ఉంది. ఎందుకంటే ప్రస్తుతం జరుగుతున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లో హైబ్రీడ్ మోడల్లో భారత్ ఆడుతోంది. అంటే టోర్నీ నిర్వహిస్తున్న పాక్ లో కాకుండా, దుబాయ్ లో మ్యాచ్ ఆడుతుంది. ఆసియాకప్ లో పాక్ కూడా ఇలాగే ఆడనుంది. ఐసీసీ సమక్షంలో ఈ ఒప్పందం జరగడం విశేషం.



## కివీస్ మ్యాచ్‌లో భారత కెప్టెన్ గా శుభ్‌మన్ గిల్!?
### మ్యాచ్ కు దూరం కానున్న రోహిత్
### ఓపెనింగ్ జోడీగా కేఎల్ రాహుల్ ఆడే అవకాశం
### పంత్ కు కూడా తుది జట్టులో చోటు దక్కే చాన్స్

ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా న్యూజిలాండ్ తో ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది టీమిండియా. అయితే ఈ మ్యాచ్ కు కెప్టెన్ రోహిత్ శర్మ గాయం కారణంగా దూరమైనట్లు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో భారత్... రోహిత్ తో కాకుండా మరో ప్లేయర్ కెప్టెన్సీలో కివీస్ తో తలపడను న్నట్లు తెలిసింది. మరి ఆ కెప్టెన్ ఎవరు? అసలు ట్రైనింగ్ సెషన్ లో రోహిత్ శర్మకు ఏమైంది? ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రస్తుత ఛాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటికే టీమిండియా సెమీ ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంది. ఇప్పుడు ఆదివారం( మార్చి 2) న్యూజి లాండ్ తో నామమాత్రపు మ్యాచ్ ఆడనుంది. అయితే రీసెంట్ గా పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో కెప్టెన్ రోహిత్ శర్మ పిక్కల నొప్పతో ఇబ్బంది పడ్డాడు. దీంతో అతడు మ్యాచ్ మధ్యలోనే కాసేపు విశ్రాంతి తీసుకుని ఆడాడు. పాకిస్థాన్ తో మ్యాచ్ తర్వాత న్యూజిలాండ్ తో జరగబోయే మ్యాచ్ కు ముందు టీమిండియా ట్రైనింగ్ సెషన్ లో పాల్గొంది. కానీ ఈ నెట్ ప్రాక్టీస్ సెషన్ లో నొప్పి కారణంగా రోహిత్ పాల్గొనలేదు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో మాట్లాడి రెస్ట్ తీసుకున్నాడు. ఇప్పుడు న్యూజిలాండ్ తో జరగబోయే మ్యాచ్ కూడా అందుబాటులో ఉండకూడదని రోహిత్ నిర్ణయించు కున్నాడట. ఎందుకుంటే మార్చి 4న భారత్ సెమీఫైనల్ ఆడనుంది. ఒకవేళ నొప్పితోనే రోహిత్.. న్యూజిలాండ్ మ్యాచ్ లో పాల్గొంటే సెమీస్ మ్యాచ్ కు మరింత ఇబ్బంది పడాల్సి ఉంటుంది. దీంతో ముందస్తు జాగ్రత్తగా సెమీస్ కోసం.. రోహిత్ కివీస్ తో మ్యాచ్ కు దూరం కానున్నాడని తెలిసింది. ఈ నేపథ్యంలోనే కివీస్ మ్యాచ్ కు వైస్ కెప్టెన్ గా ఉన్న శుభ్‌మన్ గిల్ తాత్కాలిక సారథ్య బాధ్యతలు చెపట్టే అవకాశం ఉందని తెలిసింది. వాస్తవానికి గిల్ కూడా జ్వరంతో బాధ పడుతున్నాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ తర్వాత మళ్లీ అది నిజం కాదని కూడా తెలిసింది. ఒకవేళ కివీస్ తో మ్యాచ్ కు నిజంగానే రోహిత్ దూరమైతే.. గిల్ కు ఓపెనింగ్ జోడీగా కేఎల్ రాహుల్ ఆడే అవకాశం ఉందని తెలిసింది. ఇదే సమయంలో పంత్ కు కూడా తుది జట్టులో చోటు దక్కే అవకాశం ఉండొచ్చు. కాగా, గ్రూప్-ఏ నుంచి న్యూజిలాండ్, టీమిండియా సెమీస్ బెర్త్ ను ఖరారు చేసుకున్న సంగతి తెలిసిందే.



## పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025 షెడ్యూల్ విడుదల

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పీఎస్ఎల్(పాకిస్థాన్ సూపర్ లీగ్) 2025 షెడ్యూల్ ను ప్రకటించింది. ఏప్రిల్ 11న జరిగే తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇస్లామాబాద్ యునైటెడ్.. లాహోర్ ఖలందర్స్ తో తలపడనుంది. ఈ లీగ్ దశలో మొత్తం 30 మ్యాచ్ లు జరుగుతాయి. దీని తర్వాత.. క్వాలిఫైయర్, ఎలిమినేటర్ 1, ఎలిమినేటర్ 2 మ్యాచ్ లు వరుసగా మే 13, మే 14, మే 16 తేదీలలో జరుగుతాయి. పీఎస్ఎల్ 2025 ఫైనల్ మ్యాచ్ మే 18,2025న లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో జరుగుతుంది. పాకిస్తాన్ సూపర్ లీగ్ 2025 ఏప్రిల్ 11 నుంచి ప్రారంభం కానుంది. ఫైనల్ మ్యాచ్ లాహోర్ వేదికగా.. మే 18న జరగనుంది. ఈ టోర్నమెంట్ లో రావల్పిండి మైదానం మొత్తం 11 మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనుండగా.. లాహోర్ లోని గడాఫీ స్టేడియం 13 మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనుంది. కరాచీ, ముల్తాన్ లు చెరో 5 మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025.. ఐపీఎల్ 2025తో పోటీ పడనుంది. ఎందుకంటే ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి మే 25 వరకు జరగనుంది. పాకిస్థాన్ సూపర్ లీగ్ సమయంలో వినోదానికి లోటు ఉందని పీఎస్ఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సల్మాన్ నజీర్ వెల్లడించారు. పాకిస్థాన్ సూపర్ లీగ్ 10వ ఎడిషన్ షెడ్యూల్ ప్రకటించినందుకు తాము సంతోషిస్తున్నామన్నారు. గత దశాబ్ధంలో పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన టోర్నమెంట్ గా మారిందన్నారు.





# వాణిజ్య ప్రకటనలను తెచ్చిన కష్టాలు

## కాజల్, తమన్నాలను విచారించనున్న పోలీసులు



కాసులకు ఆశపడి స్టార్స్ చేసే కొన్ని ప్రకటనలు వారికి ఊహించని కష్టాలను కొని తెచ్చిపెడతాయి. ఇప్పటికే పలువురు హీరోలు, హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులు కూడా ఇలాంటి సమస్యలలో చిక్కుకున్నారు. తాము ప్రచారం చేసే ప్రొడక్ట్‌తో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో ముందు ఊహించుకోకుండా వీరు ఆయా ప్రకటనల్లో పాల్గొనడమే ఇందుకు కారణం. నిజానికి బ్రాండ్ అంబాసిడర్ గా అంగీకార పత్రాన్ని సమర్పించేప్పుడే ఆ ప్రొడక్ట్ లేదా ప్రాజెక్ట్ వల్ల వినియోగదారులు నష్టపోతే తమకు సంబంధం లేదనే క్లాజ్ ను చేర్చికానీ కొందరు సైన్ చేయడం లేదు. కానీ అంతలోతుగా వివరాలను అధ్యయనం చేయకుండా చాలామంది హీరోయిన్లు రెమ్యూనరేషన్ కు ప్రాధాన్యం ఇచ్చి... వాణిజ్య ప్రకటనలు చేసేసి ఆపైన ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా ఆ జాబితాలోకి కాజల్ అగర్వాల్, తమన్నా భాటియా పేర్లు కూడా చేరాయి. పుదుచ్చేరికి చెందిన ఓ సంస్థ క్రిప్టో కరెన్సీ లో పెట్టుబడులు పెడితే అధిక లాభం పొందవచ్చంటూ కొందరిని తన బుట్టలో వేసుకుంది. దాదాపు పదిమంది ఈ సంస్థలో 2.40 కోట్లను మదుపు చేశారు. అయితే ఆ తర్వాత తాము మోసపోయామంటూ ఘొల్లుమంటున్నారు. ఈ విషయమై లాస్ పేట్టైకు చెందిన అశోకన్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సంబంధిత వ్యక్తులను పోలీసులు విచారించడం మొదలు పెట్టారు. ఈ సంస్థ 2022లో కోయంబత్తూరులో కార్యాలయం ప్రారంభించినప్పుడు అతిథిగా తమన్నా హాజరైంది. అలానే ఆ తర్వాత మహాబలిపురంలోని ఓ స్టార్ హోటల్ లో జరిగిన ప్రోగ్రామ్ కు కాజల్ వెళ్ళింది. ఇంతేకాకుండా ముంబైలోని ఒక ఓడలో భారీ పార్టీని సదరు సంస్థ నిర్వహించి, అక్కడ కూడా వేలాది మంది నుండి బోలెడంత డబ్బును సేకరించింది. ఇప్పటికే ఈ సంస్థకు చెందిన నితీశ్ జెయిన్, అరవింద్ కుమార్ అనే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ కార్యక్రమాలలో పాల్గొన్న కాజల్, తమన్నాలనూ కూడా విచారించాలని పోలీసులు భావిస్తున్నారట. తమ సమయాన్ని లక్షల రూపాయల్లోకి మార్చేసుకుని, సొమ్ము చేసుకుంటున్న కథానాయికులు... ఇప్పుడు పోలీసుల విచారణ కోసం సమయం కేటాయించాల్సిన రావడం చిత్రమే.

## ప్రభాస్‌తో రెండు గంటలు సినిమా కష్టం..?

ప్రభాస్‌తో సింగిల్ సినిమా చేయలేకపోతున్నారా మన దర్శకులు..? రెబల్ స్టార్‌తో రెండున్నర గంటల సినిమా చేయడం అంత కష్టమా..? ప్రభాస్ డేట్స్ ఇస్తే చాలు.. కనీసం రెండు పార్ట్స్ ఉన్న సినిమానైనా చేయాలంటూ ముందుగానే బ్లైండ్‌గా ఫిక్స్ అయిపోతున్నారా..? అసలేం జరుగుతుంది..? మరి ఇప్పుడే సినిమా 2 పార్ట్స్‌గా రాబోతుంది..? ప్రభాస్‌తో పెద్ద స్పాన్ ఉన్న సినిమాలే కాదు.. పెద్ద కథలు కూడా రాసుకుంటున్నారు మన దర్శకులు. కనీసం 5 గంటల సినిమా ప్లాన్ చేసుకుంటున్నారు. బడ్జెట్ వర్కవుట్ అవుతుంది కదా అని.. ప్రతీ సినిమాను 2 భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే బాహుబలి 2 పార్ట్స్‌గా వచ్చింది.. కల్కి 2, సలార్ 2 సెట్స్‌పైకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రభాస్ సినిమాలకు తక్కువలో తక్కువ 300 నుంచి 500 కోట్ల వరకు బడ్జెట్ పెడుతున్నారు నిర్మాతలు. అంత వర్కవుట్ అవ్వాలంటే 2 పార్ట్స్ ఉండాల్సిందే అంటున్నారు దర్శకులు. ప్రస్తుతం రాజా సాబ్, హను రాఘవపూడి ఫౌజీ సినిమాలను ఒకేసారి పూర్తి చేస్తున్నారు ప్రభాస్. ఇందులో రాజా సాబ్ 2 పార్ట్స్ సినిమాగా ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. వరసగా సీరియస్ సినిమాలు చేస్తున్న ప్రభాస్.. మారుతితో తక్కువ బడ్జెట్‌లో సరదా సినిమా చేయాలని రాజా సాబ్ షురూ చేసారు. కానీ రానురాను ఇది కూడా భారీ బడ్జెట్ అయిపోయింది. దీనికోసం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 300 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు. దీనికి సైతం మారుతి సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారంటూ టాక్ వినిపిస్తుందిప్పుడు. ఆల్రెడీ కల్కి, సలార్ సీక్వెల్స్ ఎప్పుడొస్తాయో క్లారిటీ లేదు.. ముందైతే స్పిరిట్ పూర్తి చేయాలని చూస్తున్నారు ప్రభాస్. అంతలోనే రాజా సాబ్ సీక్వెల్ కూడా అంటే కాస్త కష్టమే. అయినా ప్రతీ సినిమాను 2 పార్ట్స్‌గా చేయడమనే ఆలోచన మంచిది కాదనే వాదన కూడా వినిపిస్తుందిప్పుడు. మరి దీనిపై ప్రభాస్ దర్శక నిర్మాతలు ఏం ఆలోచిస్తారో చూడాలి.







## సిద్ధార్థకు నాకు అస్సలు పడదు : థమన్

బాయ్స్' సినిమా టైంలో తనకు నటుడి సిద్ధార్థ్‌కి అసలు పడకపోయేదని సంగీత దర్శకుడు థమన్ వెల్లడించాడు. ఆది పినిశెట్టి కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం శబ్దం. ఈ సినిమాకి అరివళగన్ దర్శకత్వం వహిస్తుండగా.. థమన్ సంగీతం అందించాడు. వైశాలి సినిమాతో థమన్ సంగీత దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. మళ్లీ ఇప్పుడు ఇదే కాంబోలో శబ్దం సినిమా వస్తుంది. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు రాగా.. రీసెంట్‌గా ఈ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొన్న థమన్ నటుడు సిద్ధార్థ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. థమన్ మాట్లాడుతూ.. ఈ సినిమా దర్శకుడు అరివళగన్ నాకు బాయ్స్ సినిమా అప్పటినుంచి తెలుసు. దర్శకుడు శంకర్ సార్ నన్ను చూసుకోమని అరివళగన్‌కి అప్పగించాడు. దీంతో మేమిద్దరం అప్పటినుంచి ఫ్రెండ్స్ అయ్యాం. అయితే ఈ సినిమా టైంలో నాకు సిద్ధార్థ్ గాడికి నాకు అసలు పడేది కాదు. వాడికంటే నేనే అప్పుడు ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకున్న. దీంతో ఒకసారి నా దగ్గరికి సిద్ధార్థ్ వచ్చి నేను హీరో అన్నాడు. అయితే ఏంటి నేను ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకుంటున్నా అనేవాడిని. అంతేగాకుండా.. సిద్ధార్థ్ కారవాన్‌లో ఉన్నప్పుడు కరెంటు ఆపేవాడిని. నీళ్ల పైప్ కట్ చేసే వాడిని అంటూ చెప్పుకొచ్చాడు.

## ఎస్ఎస్ఎంబీ-29లో మహేష్ న్యూలుక్ సోషల్‌మీడియాలో వైరల్



టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎస్-ఎస్ఎంబీ29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ సినిమా అప్‌డేట్‌ల కోసం అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మహేశ్ కొత్త లుక్‌కి సంబంధించి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజమౌళితో పాటు ఈ సినిమా కోసం మహేశ్ కూడా బాగా కష్టపడుతున్నారు. ఇప్పటికే జుట్టు గడ్డం పెంచేసి లుక్స్ మొత్తం మార్చేసిన మహేశ్ తాజాగా జిమ్‌లో వర్కౌట్స్? చేస్తున్నాడు. అయితే మహేశ్ జిమ్‌లో ఎక్సర్‌సైజ్ అనంతరం అద్దం ముందుకు వెళ్లి తన లుక్‌ని చూసుకుని బయటకు వెళ్లే వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో జుట్టు మొత్తం వదిలేసి రగ్గడ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. దీంతో ఈ వీడియో ఒక్కసారిగా సోషల్ మీడియాలో ట్రెండింగ్?లోకి దూసుకెళ్లింది. ఇక వీడియో చూసిన అభిమానులు బాబు కొత్త లుక్ అదుర్స్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుండగా.. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుంది.

## తల్లికాబోతున్న కియారా అడ్వాణీ

హీరోయిన్ కియారా అడ్వాణీ, నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు పరోక్షంగా వెల్లడించారు. బేబీ సాక్స్‌ను చేతుల్లో పట్టుకున్న ఫొటోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. "మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలో రానుంది" అని ఇన్‌స్టాగ్రామ్ వేదిక పోస్ట్ చేశారు. దీనికి బేబీ ఎమోజీని జత చేశారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ స్టార్ కపుల్‌కు అభినందనలు తెలుపుతున్నారు. రకుల్, కరీనా కపూర్, నేహా ధూపియా, ఏక్తా కపూర్ కియారా దంపతులకి శుభాకాంక్షలు తెలిపారు. 'షేర్షా' సినిమా కోసం తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే స్నేహం ఏర్పడింది. కొంతకాలానికే అది ప్రేమగా మారడంతో కుటుంబ సభ్యుల సమక్షంలో 2023 ఫిబ్రవరి 7న పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కియారా అడ్వాణీ నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at